Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

తెలుఁగు సమస్యలు

చెన్నపురి, 1939

Record no. 63

Telum̐gu samasyalu

Cennapuri, 1939

Record no. 63

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

తెలుఁగు సమస్యలు. - చెన్నపురి : వావిళ్ళ రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, 1939.

32 p. ;17 cm.
Record no. 63

Telum̐gu samasyalu. - Cennapuri : Vāviḷḷa Rāmasvāmiśāstrulu aṃḍ sans, 1939.

32 p. ;17 cm.
Record no. 63

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

శ్రీరస్తు

తెలుఁగు సమస్యలు.

చెన్నపురి:
స్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ
ప్రకటితము.
1939

Rights Reserved.

ఆంధ్రగ్రంథములు.

పద్యకావ్యములు.

		ప్రతి 1-కి రూ.	అ.
ఆచ్చతెనుఁగురామాయణము, తిమ్మకవిప్రణీతము, శుద్ధప్రతి		1	4
డిటో కాలికోబైండు	...	1	10
అడవిమల్లెలు, ఎనమండ్ర నారాయణమూర్తి	...	0	8
అనంతునిఛందము, (ఛందోదర్పణము)	...	0	14
అనిరుద్ధచరిత్రము, కనుపర్తి అబ్బయామాత్యప్రణీతము	...	0	8
అప్పకవీయము, శ్రీ గిడుగు రామమూర్తిపంతులుగారి విమర్శతో నున్నది	...	2	8
అంబరీషోపాఖ్యానము, సటీక (భాగవతములోనిది)	...	0	4
ఆముక్తమాల్యద, (విష్ణుచిత్తీయము) వావిళ్ల రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో మేలుకాగితములమీఁద చక్కఁగ మరల ముద్రించినారము	...	4	0
ఆంజనేయదండకము, హనుమద్దండకము	...	0	1
ఆంధ్రభాగవతము, పోతనామాత్యప్రణీతము, ఇదివఱకు ముద్రితమైన ప్రతులకన్న అన్నివిధముల బాగుగనున్నది.	...	4	0
డిటో అత్యుత్తమప్రతి, 2 సంపుటములు	...	6	8
డిటో 3 సంపుటములు	...	7	8

శ్రీమదాంధ్రభారతము, పద్యకావ్యము:—

అనేకవ్రాతప్రతులసాహాయ్యమున చిరకాలమునుండి సంపూర్ణపరిశ్రమతోఁ బరిష్కరింపఁబడినది. మేలు కాగితములపై స్ఫుటముగ అచ్చొత్తించి మంచి కాలికోబైండు చేయఁబడియున్నది.

7 సంపుటముల ప్రతి	...	14	0
3 సంపుటముల ప్రతి	...	13	0

J. Janakiramasastry
Madras
1/11/44

శ్రీరస్తు.

తెలుఁగు సమస్యలు.

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ

ప్రకటితము.

1939

All Rights Reserved.

Printed by
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS,
at the 'Vavilla' Press,
Madras—1939.

శ్రీరస్తు

తెలుఁగు సమస్యలు.

*చెలువుగ రామలక్ష్మణులు సీతకుఁ దమ్ములు శంభుఁడన్నయున్.

చ. అలర గణింపఁ బంక్తిరథునాత్మజు లెవ్వరు? మైథిలుండు నే
లలనకుఁ దండ్రి? మన్మథునిలావుశరంబులు నేవి? కాళికా
చెలువునినామ మెద్ది? మఱి సీరికి శౌరియు నేమి కావలెన్?
చెలువుగ రామలక్ష్మణులు సీతకుఁ దమ్ములు శంభుఁడన్నయున్.

*భల్లూకముకడుపులోన భానుఁడు గ్రుంకెన్.

క. అల్లంతప్రొద్దు కాఁడను
విల్లందుక వేఁటకాఁడు వేయఁదొడంగెన్
జిల్లంపకోల చిక్కెను, భల్లూ... 2

*రంకులు తేఁబోయి యేడురాత్రి ళ్ళాగెన్.

క. అంకయ వెంకయ గూడుక
వంకాయలపాటి త్రోవ వడిగాఁ బోవన్ . .
ఇంకను రాకుండిరి గో, రంకులు... 3

*గుత్తపుతాపితావికకుట్టు పటుక్కున వీడె నింతికిన్.

ఉ. అత్తఱిఁజిత్తజుండు విరహాంగనలం గనలింప నిక్షువి
ల్లెత్తి ధనుర్గుణంబు మెఱయించి నిశాతవినూతనప్రసూ
నోత్తమబాణపంక్తి కుచయుగ్మము దాఁకనేసినన్, గు

*దిద్దిమ్మని వత్సవాయితిమ్మనియింటన్.

క. అద్దిర! శ్రీభూనీళలు
ముద్దియ లాహరికి గలరు ముగురమ్మలలో
పెద్దమ్మ నాట్య మాడెను, దిద్దిమ్మని... 5

*ఉత్తరమున భానుబింబ ముదయం బయ్యెన్.

క. అత్తుగఁ దూరుపుపడమరఁ
జిత్తరువు లిఖించి నిదురఁ జెందితి నౌరా!
చిత్తరువు వ్రాయఁబోవలె, నుత్త... 6

*విపరీతపుఁబులుసుకూర విస్తరి మ్రింగెన్.

క. అపురూపపు లేఁతాకుల
విపరీతపు బ్రాహ్మణుండు విస్తరిఁ గుట్టెన్
చపలాక్షీ వండిపెట్టెను, విపరీ... 7

*సుగ్రీవునియెడమకాలు శునకము గఱచెన్.

క. అగ్రారపునడివీథిలో
నిగ్రహముగ బొమ్మలాట నేర్పిన నాడున్
విగ్రహము లెత్త మఱచిన, సుగ్రీ... 8

*నినునిను నిన్ను నిన్ను మఱి నిన్నును నిన్నును నిన్ను నిన్ను నున్.

చ. అనిలజ! జాంబవంత! కమలాప్తతనూభవ! వాయుపుత్ర! యో
పవన! సుషేణ! నీల! నల! భానుకులుండగు రాఘవేంద్రుఁ! డ
ద్దనుజపురంబు వే గెలువ దైత్యులఁ జంపను వేగరమ్మనెన్, ని...

చ. అనఘ సురాపగాతనయ! యర్కతనూజ విచిత్రవీర్యనందన
గురుపుత్ర! ద్రోణ! కృప! నాగపురీశ్వర! దుస్ససేన! రమ్మనుమనె
రాజసూయము యమాత్మజుఁ డిప్పుడు చేయఁబూని తా, ని...

చ. అనఘసురేశ! వాయుసఖ! యర్యమనందన! రాక్షసేంద్ర! యో
వననిధినాథ! గంధవహ! వైశ్రవణా! నిటలాక్ష! తాను రమ్మను
మని చెప్పె మాధవుఁడు మారుని పెండ్లికి మిమ్ము నందఱిన్, ని...

*సొరచెట్టున బీరకాయ సొంపుగఁ గాచెన్.

క. అరవిందకోమలంబగు
నరవిందపుఁగోలను కెలన నావలపిఱుఁదన్
గరిమను సొంపుగఁ జూచిన, సొర... 12

*విధవాగమనంబు మిగుల వేడుక సేసెన్.

క. అధికారిదర్శనేచ్ఛా
గ్రథితుఁడనై సుశకునంబుఁ గాంక్షింపఁగ నా
కధికఫలప్రద యగుచును, విధవా... 13

*కన్నకుమారుండు మగఁడు గాఁగ వరించెన్.

క. అన్నన్న! రాధ సొగసున
కెన్నిక యగుమగఁడు లేమి హేలాగతిచె
న్నన్న యగునందగోపుఁడు, కన్న... 14

*రతిరాజగృహంబుమీఁద రవి యుదయించెన్.

క. అతివల మోగ మెఱుఁగక యీ
గతి నతిరతివాంఛఁ దగిలి కష్టసుఖములన్
మతిఁ దలఁపవు లేలె మ్మిఁక, రతి... 15

*గాడిద యేడిచెఁ గదన్న! ఘనసంపన్నా!

క. ఆడినమాటకుఁ దప్పిన
గాడిదకొడుకంచుఁ దిట్టఁగా విని యయ్యో!
వీఁడా నాకొడుకని, గాడిద... 16

*ముట్లుడిగినసతికి నొక్క మొగశిశు పుట్టెన్.

క. ఇట్లాకఠినప్రాసము
లెట్లాటికవీంద్రుకయిన నీయందగునా
యిట్లయితే నవమాసపు, ముట్లుడిగి... 17

*ఇనశశిబింబయుగ్మ ముదయించె దినాంతమునందుఁ దద్దిశన్.

చ. ఇనసమతేజ! మీరు సెలవిచ్చినపీఠము హేమరత్నసంజన
నము మేరుప్రస్తరము చక్కఁగదీర్చితి వతుమయ్యో నేర్పున
సురకోటులం దిశలఁ బొల్పుగ వ్రాయుచు రాఁగనేటికిన్...

*కప్పకు సంపంగినూనె కావలె వింటే.

క. ఇప్పుర మేలెడిపార్థివుఁ
డిప్పుడు నీతావు కనిచె నిదిగో యార్యా!
తెప్పున నంగడితలుపులు, కప్ప... 19

*ఎలుకలు తమకలుగులోని కేనుఁగుఁ దీసెన్.

క. ఇలలో నిద్దఱురాజులు
మలయుచుఁ జదరంగమాడి మాపటివేళన్
బలమెత్తి కట్ట మఱచిన, నెలుక... 20

*గుత్తపుతాపితారవికకుట్టు పటుక్కున వీడె నింతికిన్.

ఉ. ఇత్తఱి రమ్ము రమ్మనుచు నింపుగ గొల్లలు తన్నుఁ బిల్వఁగాఁ
దత్తరపాటునం గదిసి తాండవకృష్ణుఁడు సుందరాంగిపై, మె
త్తనిపూలపాన్పునను మెచ్చి చనుంగవలంటినప్పుడే, గుత్త...

*చట్రాతిని నారఁ దీయఁ జయ్యన వచ్చున్.

క. ఇట్రీర యుక్తి చెప్పెద
పట్రా యిది తాటిమట్ట పదిలముతోడన్
కొట్రా నీభుజశక్తిని, చట్రా... 22

పాతరలో సూర్యుఁడుదయపర్వతమెక్కెన్.

క. ఈతఱి కాపుల పిలువుఁడు
రాతిరి ప్రొద్దెల్ల జాతరాయెను ధాన్యం
బాతురముగఁ బోయింతము, పాతరలో... 23

*వక్త్రంబుల్ పదికన్నులైదుకరముల్ వర్ణింపఁగా వెయ్యగున్.

శా. ఈక్త్రాప్రాసము చెడ్డదంచు విన మీ రెంతేసివారాడఁగా
వాక్త్రాసం బది సత్కవీశ్వరులత్రోవల్ గావు నేఁ జెప్పెదన్
దిక్త్రారాతికిఁ బార్వతీశ్వరులకున్ దిగ్మప్రభారాతికిన్, వ...

*గుండ్రాతికిఁ గాళ్లు వచ్చి గునగున నడిచెన్.

క. ఉండ్రా యోరి దురాత్మక!
ఇండ్రాప్రాసంబు కవుల కియ్యందగునా
యండ్రాముపదము సోఁకిన, గుండ్రా... 25

*సండ్రాతికిఁ గాళ్లు వచ్చి గునగున నడిచెన్.

క. ఉండ్రానియడవిలోపల
గుండ్రాయై యున్న యట్టికోమలిపైఁ గో
దండ్రాముపదముసోఁకిన, గుండ్రాతికి... 26

*పాపటకాయలోన నొకబాలుఁడు సింగము వేటలాడెడిన్.

ఉ. ఏపున మేము కొందఱము ఏనుఁగువైరుల వేఁటఁ బోవఁగా
కూపముభంగి నున్న దొకకొండబిలం బది చొచ్చిపోవఁగా
దీపముభంగి నున్న దొకదివ్యపురత్నము దెత్తిమింతనీ, పా...

*ఏకాదశినాఁడు సప్త మేడే గడియల్.

క. ఓకాంత! నాదు పెనిమిటి
య్యేకాంతనో చూడఁ బోయి నేటికి నాల్గే
చేకొని లెక్కింపుము నేఁ, డేకాదశి... 28

* చందురులోనిఱ్ఱి నేలచంగలిమేసెన్.

క. కందర్పహరుఁడు నరుఁడును
పందికినై పోరిపోరి పరిపరిగతులన్
కిందైనహరునిజూటము,చందురులో... 29

*కుందేళులు రెండువచ్చి కుచములఁ గఱచెన్.

క. కందర్పుని పూఁదోఁటను
జాదనముఖు లిద్దఱొచ్చి చతురత మెఱయన్
నందంది పూలుగోయా, కుందే... 30

*భామాకుచమండలంబు భస్మం బాయెన్.

క. కామాతురుఁడై జంగము
ప్రేమంబున బూతిఁబూసి ప్రియ మలరంగాఁ
గామించి కౌఁగిలించిన, భామాకుచ... 31

*కాకరపూపూచి నిమ్మకాయలు కాచున్.

క. కాకర కేటికి యుదకము?
చేకొని యోకొమ్మ! నిమ్మచెట్టుకుఁబోయవే
కాకరకాయలు కాచును, కాకరపూ... 32

*మార్తాండుండపరాద్రిఁగ్రుంకెనిదిగో మధ్యాహ్నకాలంబునన్.

శా. కీర్తింపం దగు రాముసాయకమహాగ్నిజ్వాల శుంభన్ నిశా
వర్తిన్ రావణుఁ గాంచి నారదుఁడు దేవాధ్యక్షుతోఁ బల్కెని
ట్లార్తిం బొంద మిముం జయించుగద మున్నత్యుగ్రుఁడై దై
త్యుఁడా, మార్తాండుం... 33

*కప్పను జూడంగఁ బాము గడగడ వణఁకెన్.

క. కుప్పలకావలిలోపను
చెప్పులుకట్టియును బూని శీఘ్రముతోడం
జప్పుడగుచు వచ్చెడి వెం,కప్పను... 34

* నిప్పున నొకచేరెఁడంత నెత్తురు గాతెన్.

క. కుప్పించి వెలుగు దూకిన
గొప్పగుములు నాటె నిపుడు కోమలి వేగన్
ఉప్పుగొని రావె కాతము, నిప్పున నొ... 35

* రండాగమనంబు జయ రమ్యంబ యగున్.

క. కుండినపురమున రుక్మిణి
చెండికకుం బూజనంబుఁ జేసెడివేళన్
అండజవాహనుఁ దోడ్కొని, రండాగమ... 36

* నెలబాలను జూచి బాల నెలబాలాయెన్.

క. కలికీ! శిశు వెన్నాళ్లదె
నెలకొని వివరింతు రేపు నెలపాడపుగదే
చెలి నీళ్ళాడగమునుపటి, నెలబాల... 37

* కమ్మలు మోఁకాళ్లు దాఁకి ఘులుఘులు మనియెన్.

క. కొమ్మను మదసుం డపుడు జ
వమ్మున నీలోత్పలములవడిఁ గురియంగా
సొమ్మసిలి మోము వంచిన, కమ్మలు... 38

* మఱ్ఱాకున విడెము సేయ మనసాయెగదే.

క. కొఱ్ఱన్నము ఘృతసూపము
బఱ్ఱెలపెరుఁ గూరుగాయ పచ్చడితోడన్
బిఱ్ఱుగ భోంచేస్తిమయా, మ... 39

* మామిడి నిలువెల్లఁ బూచి మారేడాయెన్.

క. కోమలినూతనవేళను
చీచులు పదికోట్లు గూడి చిందులు ద్రొక్కన్
మామా! మామిడిబూసెను, మా... 40

* చూతుమె లవ్వుఁడాయటంచు సుందరి పలికెన్.

క. ఖ్యాతిగలరామచంద్రుఁడు
చేతోమోదంబుతోడఁ జెలఁగుచు నెంతో
ప్రీతిగ నిటుచను దెంచిన, చూతుమె... 41

* వీపునఁ జుండ్లుండు గోళ్ల వెంద్రుక లుండున్.

క. గోపాలకృష్ణమూర్తిని
గోపిక యొకనాఁడు ముందుఁగొని తలకురులన్
బ్రాపుగఁ జిక్కులు దీర్పఁగ, వీపున... 42

క. ప్రాపని నమ్మినయొకసతి
కాపేయముచేత వచ్చి కడుమోదముతో
రూపవతి పేలుచూడఁగ, వీపున... 43

* చుక్కలలో నొక్కనక్క సుడివడితిరిగెన్.

క. చక్కనగోవర్ధనగిరి
నక్కజముగఁ గృష్ణుఁడెత్త నావులకొఱకున్
గ్రక్కున గిరి మిన్నందిన, చుక్క... 44

* పంచాస్త్రునిగేహమందు భానుఁడు పొడమెన్.

క. చంచలలోచన రాతిరి
సంచారముఁ జేసినట్టిసందడిపడకో
పంచైన మూసికొనవే, పంచా... 45

* ఆణిముత్యంబు మీసమం దమరియుండె.

తే. చంద్రశేఖరుఁ డొకనాఁడు శైలపుత్రి
యధరబింబము చుంబించునవసరమున
గిరిజనాసాగ్రమందున మెఱయుచున్న, ఆణి... 46

కాంతామణిచంటిమీఁదఁ గాకర మొలచెన్.

క. చింతామణి యనుబాఁపఁడు
పంతంబున గోడమీఁదఁ బ్రతిమను వ్రాసెన్
అంతట వర్షము గురిసెను, కాంతా... 47

* కన్నులలోఁ జన్నులమరెఁ గాంతామణికిన్.

క. చిన్నవి ఝషకంబులు గొని
చెన్నలరఁగ బెస్తవారిచిన్నది రాఁగా
పన్నుగ ఱొమ్మునఁ గలవల, కన్నుల... 48

* కన్నెరికము చెడకమునుపె గర్భంబాయెన్.

క. చిన్నది పండ్రెండేండ్లది
యెన్నఁడు రతికేళిసుఖము నెఱుఁగక మునుపే
వెన్నున తామర పుట్టెను, కన్నె... 49

* కుందేలును కోడిపిల్ల గుటుకున మ్రింగెన్.

క. చందనగంధులు ముగ్గురు
మందారపుఁదోఁటలోన మాపటివేళ
న్నందంది పూలుగోయఁ, కుం... 50

* పులు లావులు గూడి యొక్కపొలమున మెలఁగెన్.

క. చెలువుగ విశ్వామిత్రుని
యలఘుతపోమహిమనతనియాశ్రమమందున్
బలుసింగము లేనుంగులు, పులు... 51

* కామినికుచమధ్యమందు గరుడుండాడెన్.

క. చేమంతిచెట్టుక్రిందను
భామామణి నిదురపోవఁబయ్యెదజాఱన్
రోమావళి పామో యని, కామిని... 52

* గుండ్రాతికిఁ గాళ్లు వచ్చి గునగున నడిచెన్.

క. తండ్రిపనుప మునివెంటను
పండ్రెండవయేఁట రామభద్రుఁడు చనికా
ల్గుండ్రించి ధూళిఁ జిమ్మిన, గుం... 53

* కప్పం గని శేషుఁ డంత గడగడ వణఁకెన్.

క. తప్పక చూచి ఖగేంద్రుఁడు
నొప్పుగ నామింటికెగిరి యొయ్యన చనుటన్
అప్పుడు రెక్కలనీడం, గప్పం... 54

* ఉత్తరమున సూర్యదేవుఁ డుదయం బాయెన్.

క. తత్తరపాటున రావణు
మత్తుండై సీతఁ గొనుచు మహిలో కపులున్
ఎత్తెఱఁగు తిరిగి లంకకు, నుత్తర... 55

*అమవసనాఁటిరాత్రి నొకయంగన సూపెను జందమామనున్.

చ. తమసముమించుటేయెడలదానవహోమగృహంబువానర,ప్ర
ముఖులెఱుంగులెట్టులలవే(?)శ్యశిఖామణికెద్దిసొమ్మయే, కమ
లసుగంధిమన్మథునిగన్నదొ బెబ్బులియేడనుండునో. యమ...

* కోమలికుచగిరులమీఁద గోవులు మేసెన్.

క. తామరసనేత్ర మేల్కొనఁ
దామరసాప్తుండు పొడిచెఁ దగ దీరవ్వల్
ప్రేమాలింగితరాధా, కోమలి... 57

* కొడవటిపిడి యర్ధరాత్రి కోడై కూసెన్.

క. తొడమీఁద నాలుకుఱుపైఁ
బుడమిజనుం డొకఁడు నిదురఁ బోవుచు నుండం
బడె దానిమీఁద నొక్కటి, కొడ... 58

*భక్షించెను జోడుమెట్లు పాపంబొట్లూ!

క. దక్షిణ లిచ్చేవేళల
రక్షలు నే విడిచి రాజువద్దికిఁ జనఁగా
తక్షణమున శునకము మఱి, భక్షిం... 59

*గర్భములో నుండి వెడలెఁ గమలాప్తుఁ డొగిన్.

క. దుర్భర వేదన సలుపక
యర్భకుఁ డుదయించు ననుచు నతిమోదముతో
నిర్భరత నుండెఁ బ్రాకృతి... 60

*దోగ్ధ్రీధేనువుగర్భమందు బులికందు ల్పుట్టెనుప్రాకృతిన్.

శా. దోగ్ధ్రీశాంతతపోదయాగుణనిధీ తేజస్వి పాపాటవీ, దగ్ధక్ష్మా
నలుఁడై నకశ్యపునకుదయ్యదగ్యస్వుఁడై యాగభు, గ్దోగ్ధ్రీశుల్ సుతు
లుద్భవించిరి బిడౌజా వల్లి వీక్షించితే, దో... 61

*కుటిలాలకయొడమకన్ను కుడిక న్నాయెన్.

క. నిటలమున నీవు దాల్చిన
పటుతరకస్తూరిరేఖ బహురతిచేత
న్నటునిటు జాఱినచెమటకు, కుటి... 62

*ఏతప్పుఁగొమ్మమీఁద నొకయేనుఁగుసింగము వేట లాడఁగన్.

ఉ. నూతిజలంబులోన నొకనూరుశిరంబులయొద్దు మేయఁగా
నాతిపయోధరమ్మునను నల్లనిచంద్రుఁడు గాయుచుండఁగాఁ
గోఁతికిఁ బిల్లికూనకునఘోరపువైరము గల్గుచుండఁగా... 63

*వంకాయను జెఱకురసము వడియుచునుండెన్.

క. పంకజముఖిగురుకుచములఁ
బొంకముగాఁ గురియొనర్చి పూవిలుకాఁడున్
ఉంకించి శరము దొడిగిన, వంకాయను... 64

*తలకాయలపులుసు తాఁగి తసిసిరి బాపల్.

క. పలుకూరిదేవళంబున
సలలితముగ మొన్నఁ జేయుసంతర్పణకుం
దొలుతను మీరంపిన చిం,తలకాయలపులుసు... 65

*వెన్నెలగొయెండయుం గలసి యేకముఖంబుననుండె నత్తఱిన్.

ఉ. పన్నగ విష్ణు బ్రహ్మలును పర్వతరాట్ఖగరాజదేవతల్, మిన్నన
నున్న సూర్యశశి మేదిని గూడ మహారథుండునై, పన్నగభూ
షుఁడా త్రిపురమందిరులన్ బరిమార్చినప్పుడున్, వెన్నె...66

*పంచాంగము చూచి లంజ పక్కున నవ్వెన్.

క. పంచమినాఁ డొకవిప్రుఁడు
కంచముఁ దా కుదువఁబెట్టి కామాతురుఁడై
మంచముపై రతిసేయఁగ, పం... 67

క. పంచమినాఁ డొకవిప్రుఁడు
అంచితముగఁ జెట్టు నెక్కి యాకులు కోయన్
కించిత్తు పంచ దొలఁగిన, పం... 68

*బడబానలపంక్తిమీఁద పచ్చిక మొలచెన్.

క. పడఁతిరో నవమేఘంబులు
విడఁబడి జడికసుఁబట్టి విలయపువానల్
జడిఁబట్టి కురియ గోడలు, బడబానల... 69

*ఇంకంగస్తురిబొట్టు పెట్టకుము తన్వీ! ఫాలభాగంబునన్.

శా. పంకేజానన! నేటిరేయి వినుమీ పంతంబుతో రాహువున్
శంకాతంకము లేక షోడశకళాసంపూర్ణనేణాంకునిం, బొంకం
బార్పెదనంచుఁ బల్కెనఁ దగన్ బొంచుండి నేవింటినీ, విం...

* గుండ్రాతికిఁ గాళ్లువచ్చి గునగున నడిచెన్.

క. పండ్రెండుకండ్లదేవర
తండ్రిశరాసనము రామధరణీశుండున్
దండింపఁ బోవునప్పుడు, గుండ్రాతికి... 71

* కన్నకుమారునిన్ మగనిగాఁ గనె సజ్జను లెల్ల మెచ్చఁగన్

ఉ. పున్నమనాఁటిరేవెలుఁగుఁబోలు మొగంబు మెఱుంగుసిబ్బెపుం
జన్నులు వాలుఁగన్నులును జవ్వనముం గలబాణపుత్త్రి, వీ
రున్నగరాజధీరుననిరుద్ధకుమారునిస్వప్నమందుఁదా, కన్న...

* శంఖంబుల్ దివినుండివచ్చె నిదిగో జంబూఫలప్రక్రియన్.

శా. ప్రేంఖత్ప్రేమనుసత్యభామకొఱకై కృష్ణుండునీరేజరా,ట్కం
ఖాణంబు వదిల్చికల్పకము వేగం దేఁగఁదద్వాసనా, రింఖాయు
క్తములై మిళిందములు పేర్మిం బద్మసంఖ్యల్ మహా,శం...

* పందే నాకిష్టమనుచు బాఁపడు పలికెన్.

క. పాండూర నొక్కవిప్రుని
విందుకు రాఁబిలిచి నీకు వేడుకతోడన్
ఇందెందు నిష్ట మనఁ బ, ప్పందే... 74

* పరకాళ్లాకుట్టుఅవికె ఫక్కున పగిలెన్.

క. పారుగూఁగుపోయి వచ్చిన
యరుదగుతనమగనిఁ జూచి యతిమోదముతో
గరిపాడిచి గుబ్బ లుబ్బిన, పర... 75

* మరుఁడు దోనఁ జూపె యముఁడు కింకరులఁ జూపె.

తే. భరతకులవీరుఁ డయినట్టిపాండురాజు
మాద్రిపై దృష్టి నిలిపిన మగువ యంత
వలదు వల దని వారింప వాంఛగరిమ, మరుఁడు... 76

* ధారము లేనిహారము నితంబిని నీ కెవ రిచ్చెఁ జెప్పవే.

ఉ. భూరివివేకులౌవిటులఁ బూఁబొదరిండ్లను గూడి వారిచేఁ, గో
రినభూషణంబుఁ గొని కోమలి ధారుణి వైతివందులో, హీర
ము లుల్లసిల్లఁగ మహీప్రవరుల్ వినుతింపఁబచ్చలా, ధార...

* కుంచములో పోతునక్క కూనలు పెట్టెన్.

క. మంచివి కుంచెడు సెనగలు
మంచముపై నెండఁబోసి మఱచితి విపుడే
పెంచినది తల్లియొక్కటి, కుంచ... 78

* గుఱ్ఱానికి రెండు కాళ్లు కోడికిని వలెన్.

క. మఱ్ఱికడ రెండు కాళ్లకు
కుఱ్ఱఁడు చోటడుగఁ గోడి కొనియిచ్చితినో
సఱ్ఱాజ అట్లు కాదిఁక, గుఱ్ఱాని... 79

* అనిరుద్ధుఁడు నెమలి నెక్కి యంబుధి దాఁటెన్.

క. మనసిజనందనుఁ డెవ్వఁడు
యని షణ్ముఖుఁ డెద్ది నెక్కి యరుల జయించెఁ
హనుమంతుఁ డేమి సేసెను, యని... 80

* ఉత్తరమున భానుబింబ ముదయం బయ్యెన్.

క. మత్తాళి నిదురఁ బోవఁగఁ
దత్తరపడి నిదుర లేచి తమ్ముఁడ లేలే
చిత్తరువు వ్రాయఁబోవలె, ఉత్తర... 81

ఏనుఁగుకొమ్ముమీఁదఁబడియేనుఁగులున్నవి క్రీడసల్పుచున్.

ఉ. మానవనాథ! నీ వనుప మత్తగజంబుల వేటఁ బోవఁగా, నే
నొకపర్వతంబుఁగనియెక్కఁదొడంగినఁ గుంజరంబుదా, భాను
కులేశ మమ్ముఁగని పాఱఁ దొడంగినఁ బట్టి తెస్తిమీయేఁ...

*కుందేటికిఁ గొమ్ములైదు కుక్కకుఁ బోలెన్.

క. ముందిస్త్రీ కుక్కపిల్లను
నందముగాఁ బసుపుకొమ్ము లయిదింటికినిఁ
పొందుఁగఁ గొను మావిధమున, కుందేటికి... 83

*వెన్నెలరెండయుం గలిసి యేకముఖంబున నుండె నత్తఱిన్.

ఉ. మున్ను సురాసురుల్ జలధిమూఁకలు గట్టుకత్రచ్చునప్పుడున్
వెన్నుఁడు మోహనాకృతిని వేల్పులకున్ సుధఁబోయునప్పుడున్
బన్నగభూషుఁడా త్రిపురమందిరులంబరిమార్చినప్పుడున్...

*వేకటిలేక బిత్తరియు బిడ్డఁ గనెన్ గగనస్థలంబునన్

ఉ. మూఁకలు గూడి క్రౌంచములు ముందఱ బోవుచు నుండ నొ
క్కటిం,జోకగ గ్రుడ్డుఁబెట్ట నొకసూర్యకరం బిది దాఁకి పిల్ల
యై,యీఁకలువచ్చితల్లి కడ కేఁగవడింజనెనైదునాల్నెలల్...

*గుండప్పుడు వడిగ నడిచెఁ గొమ్మలమీఁదన్

క. మెండుగ శుకపికశారిక
తండంబులు బలసికొలువ దళవాయియువం
తుం డెదుట నడవ ననం, గుండప్పుడు... 86

*రాధేయుఁడు నందినెక్కి రావణుఁ గూల్చెన్.

క. యోధ రెవఁడు కురుసేనకు
మాధవసఖుఁ డెద్ది నెక్కి మాటి విహరించున్
సాధించె నెవని రాముఁడు, రాధేయుఁడు... 87

*కుంజరయూథంబు దోమకుత్తుక దూఁచెన్.

క. రంజన చెడి పాండవు లరి
భంజనులై విరటుఁ గొల్వ పాల్పడి రకటా!
సంజయ! విధి నేమందును, కుంజరయూథంబు... 88

*అక్కా! రమ్మనుచు మగఁడు నాలిం బిలిచెన్.

క. అక్కసివలె యిప్పొద్దున
మెక్కుచుఁ దిరిగెదవు కాలిమెట్టున నిన్నుం
గుక్కక మానను దసి నీ, అక్కా... 89

క. వక్కాకు మడిచి వేసుక
చక్కరవిలుకానికేళి సలుపుదమనుచుం
జక్కనిముద్దులమఱఁదలి, యక్కా... 90

*భార్యలిద్దఱు శ్రీరామభద్రునకును.

తే. రావణుని సంహరించియు రాజ్యమునకు
నంగనయుఁ దాను నభిషిక్తుఁడై వెలుంగ
హారతిచ్చిరి ప్రేమతో హరునిముద్దు, భార్య... 91

*కోతికిన్నిం గొమ్ము లాఱు గుఱ్ఱమునకు వలెన్.

క. రాతిరొకహాయము నమ్మితి
నాతురపడి హస్తికొమ్ము లాఱింటికిన్
ఈతఁడేఁగొనుగో లిచ్చెద, కోతికనిం... 92

* నూఱున్నప్పదియాఱుకన్నులమరెన్ రుద్రాణివక్షంబునన్.

శా. నారమ్మంచుఁ గుమారునంకముపయిన్ రంజిల్లఁగానుంచి వి
స్తారోద్యద్ఘనవక్త్రపంచకముతో శంభుండుఁ దత్కాంతయు
న్నారూఢిన్ఘనపంచరత్నపతకం బాలోకనం జేయఁగా...

*రుక్మిణిచను మొనలమీఁద రోఁకలి నిలిచెన్.

క. రుక్మిణిదేవిని నెత్తుక
రుక్మిణిపతి పోవుచున్న రూఢిగ నపుడే
రుక్మి యనువాఁడు తాఁకిన, రుక్మిణిచను... 94

*రారాతమ్ముఁడ రారయన్న యనిభవక్త్రం బిల్చెఁ బ్రాణార్థియై.

శా. లేరామామణి రాజసూయమునదండ్రిన్ జేయరాముద్దుశ్రీం
గారిం బన్నిడిగద్దెపీఠమున వేడ్కన్నిల్పిరాస్వామికిన్,వీరుం
డై హరునెత్తి మొత్తినధనుర్విద్యాగురుస్వామికిన్,రా...

*తలలొక్కేబదినాల్గు కానఁబడియెన్ దద్దారివక్షంబునన్.

మ. లలితాకారుఁగుమారు షణ్ముఖునినిన్ లాలించి చన్నిచ్చుచో
గళలగ్నగ్రహరత్నదీప్తకలికాగాంభీర్యహేమాంచితో,జ్వల
రత్నప్రతిబింబితాననములన్ శంభుండు వీక్షించినం,దల...

*పలుకులు గూబలకు మిగుల పండుగసేసెన్.

క. లలితాంగిపంజరమ్మునఁ
గలచిలుకల హెచ్చరింపఁ గడుమధురముగాఁ
జిలుకలు కలకల పలికెడు, పలుకులు... 97

*వజ్రము పచ్చయయ్యె పచ్చ వజ్రం బాయెన్.

క. వజ్రమయా! నీహృదయము
యీజ్రాప్రాసంబు కవుల కియ్యం దగునా
వజ్రిసభ గరుడియాడఁగ, వజ్రము... 98

*పడమటికొండమీఁద నొకపద్మదళాక్షికి మొల్చె శష్పముల్.

చ. వడిగలదండిరక్కసులవాదున భాస్కరుఁ డెందుఁ గ్రుంకు నీ
పుడమిని సర్వలక్షణసమున్నతి గల్గు నెలంతలెందఱో, పడ
తికి మన్మథాలయము పైనను నేమది యంకురించె నా,పడ...

*రాతికి గోతిపుట్టె రఘురామునికైవడి సీతకైవడిన్.

ఉ. వాతసుతాఖ్యచేఁ బరగి వాసవవైరులు భీతిఁ జెందఁగా,ధా
త్రిసుతానురాగమున ధైర్యముశక్తియు విక్రమంబువి,ఖ్యా
తి చెలంగ రావణుని పెంపడఁగింపనుధీరుఁడై పురా,రా...

*రాతిరివేళ భాస్కరుఁడు రమ్యముగానుదయించెఁ దూర్పునన్.

ఉ. వాతతనూజ! భానుసుత! వాలితనూభవ! వహ్నిపుత్రకా!
సేతువుగట్టుకాల మిదె శీఘ్రముగాఁ గొనిరండు కొండ లీ
రీతిగ నిద్రఁబోదగదు లెండిక నిద్దురపోవఁగానగున్, రా...
*పసిఁడిసలాకు తీఁగెకును పర్వతముల్ వికసించి నవ్వగన్.

చ. విసువక పల్లవాళి దిని వేడ్కఁ బికంబులు మ్రోయఁగా వసం
తసమయ హేమకారకుఁడు తద్దయు వేడుకభూషణంబులం
బసవనలక్ష్మిఁగూర్చుకొనభాసిలు సంపగిపువ్వు పేరిమేల్, ప...

*ఆకులు పోఁలుం గలుగ నంతియచాలును సున్న మేటికిన్.

ఉ. శ్రీకరకీర్తిహార! గుణశేఖర! కొమ్మనమంత్రి తిక్కనన్
రాకలుగోరిముగ్ధయును రాగము జెందినమస్తథాగ్ని చేఁ
బ్రాకటమైనముత్యములు పాకములైనవి వేగ తేవయా, ఆ...
*ఏకాదశినాఁడు సప్త మేదేఘుడియల్.

క శ్రీకాంతునిదినమెన్నఁడు
రాకొమరుని, కెద్దిప్రియము రథతిథి యెన్నం
డేకొలఁదికన్న మలుగును, ఏకా... 104

*రమణికుచంబుమీఁద నొకరంపముకత్తియు రాజహంసమున్.

చ. సమరతిచేయువేళఁ బతిసంభ్రమమంతయుఁ జూచి, యాత్మలో
గుములుమనంబుతోడుతను గూర్మి బయల్పడనీక వేగమే
కమలదళంబులో నిడిన కస్తురిచే లిఖియించి చూపినన్, ర...
*రతి నేయఁగ రమణి నవ్వె రమణుం డేడ్చెన్.

క. సతి యొక్క తె రేపల్లెను
బతితో రతికేళి సేయఁ బద్మాక్షుఁడు దాఁ
బతి నీడ్చి వేసి తానే, రతిసేయఁగ... 106

* దుగ్ధపయోధిమధ్యమున దుమ్ములు రేఁగె నిదేమిచోద్యమో.

ఉ. స్నిగ్ధపువర్ణుఁడీశ్వరుఁడు చెచ్చెఱ కంటను పంచబాణునిం, దగ్ధ
ము చేసెనంచు విని తామరసేక్షణుమ్రోలనున్న యీ, ముగ్ధ
పులచ్చి మోదుకొనె మోహనగంధము పిండిపిండియై...
* ఈతాకులగుడిసెలోన నినుఁ డుదయించెన్.

క. సీతాపతిపూఁదోఁటకు
నేతా మెత్తేటివేళ యిప్పుడె వచ్చెన్
పోతా పడుకున్నావా, యీతా... 108
* చూతుమె లవుఁడా యటంచు సుందరి పలికెన్.

క. సీత తన ప్రియతనూజుని
నాతియుఁ జేరంగఁ బిలిచి యారా యనుచున్
ఖ్యాతిగ రామునిగుఱ్ఱము, చూతు... 109
* మీనాక్షికిఁ గుచములాయె మీసశరీరా.

క. సూనశరుఁడు నారసమునఁ
బూని కుసుమకందుకములఁ బొసగించె ననం
గాను విలసిల్లె నంతయు, మీనాక్షి... 110

* వర్షాకాలమువచ్చె గ్రీష్మమువలెన్ వైశాఖమాసంబునన్.

శా. హర్షం బెట్లగు కృష్ణదేవుఁ డిటకై
యబ్జాక్షిరాదాయె సా
మర్షాహంకృతి చంద్రుఁ డేచుతఱి భీ
మద్వేషనామోగ్రదు
ర్ధర్షక్రూరనిశాతఘాతనవచూ
తవ్రాతబాణావళీ, వర్షాకాలము... 111

* మతిలేనినరుండు మిగుల మన్నన వొందున్.

క. హిత మాచరించువారికి
హిత మొనరించుచును సుజనహితుఁ డగుచును దు
ష్కృత మెప్పుడు సేయను సం, మతి... 112

సీ. మామనోహరుఁడు మామనోహరుఁడు
మారగురుండు కుమారగురుఁడు
మామనోహరుఁడు మామనోహరుఁడు
మారగురుండు కుమారగురుఁడు
మామనోహరుఁడు మామనోహరుఁడు
మారగురుండు కుమారగురుఁడు
మామనోహరుఁడు మామనోహరుఁడు
మారగురుండు కుమారగురుఁడు

‡గీ. ... ...
... ...
... ...
... ... 113

* నీతరముగాదు కలహించి నిర్వహింప
చల్లపట్టాభిరామ నీచగుణధామ

సీ. ఎఱయరామకుమావిభు మెచ్చి భాసిల్లె
ధరణిలో మా ప్రపితామహుండు
గంగాభవానిని గడుదిట్టరై తిట్టి
ఖ్యాతిఁ జెన్నొందె మాతాతయొకఁడు
వెలయంగ మగటిపల్వోంకను బడఁదిట్టి
తగఁ దెగటార్చె మాతండ్రిగారు

‡ గీతపద్యము దొరకలేదు.

ఆరీతిగాదిట్టి యమపురంబునకును
నిన్నుఁ బంపఁదలంచి యున్నవాఁడఁ

గీ. గాచుకొ మ్మిటుమీఁద నఖండచండ
దారుణోద్దండకవితాగభీరశక్తి, నీతరము... 114

* చరమును రేగ మేఁకమెడచన్నులవంటివి రెండుమాన్యముల్

చ. గరిసెలు వ్రాతగానిమఱిగంపెఁడెఱుంగము మన్యదేశముల్
తిరిగి యభీష్టవస్తువులు దెచ్చి భుజింతుము సర్వకాలముఁ
సురుచిరసత్కవిత్వనిధి సూరకవీంద్రునకేలగల్గె గం,చ...115

* ఏమి చేయవచ్చు నీశ్వరాజ్ఞ

గీ. కర్మ మెవరికైనఁ గడఁ ద్రోవఁగా రాదు
ధర్మరాజుఁ దెచ్చి తగనిచోటఁ
గంకుభట్టుఁ జేసెఁ గటకటా ! దైవంబు, ఏమి... 116

* కులకాంతకు సాటిరాదు కువ్వలచెన్నా.

క. వెలివిద్య లెన్ని యైనను
కులవిద్యకు సాటిరావు కుంభినిలోనన్
వెలకాంత లెందఱున్నను, కుల... 117

* రావే! ఈశ్వర! కావవే! వరద! సంరక్షించు భద్రాత్మకా!

శా. లావొక్కింతయు లేదు ధైర్యము విలో
లంబయ్యెఁ బ్రాణంబులా
ఠావుల్దప్పెను భ్రాంతివచ్చెఁ దనువున్
డస్సెన్ శ్రమం బయ్యెడిన్
నీవేతప్ప నితఃపరం బెఱుఁగ మ
న్నింపందగున్ దీనునిన్, రా... 118

* రావే! మానిని! కావవే తరుణి! సంరక్షించు చంద్రాననా!
శా. పూవిల్కానిసరోజబాణముల నంభోజారి మైచాయలన్
భావం బెంతయు డస్సె మేనుబడలెన్ దాపంబు రెట్టించెనే
నీవాఁడన్ మధురాధరం బొసఁగ వేనిక్కంబున న్నేలవే, రా...
* కో" యంచుందొలికోడికూయుదనుకం గోపంబె బింబాధరా.
శా. ఆయెం బోయె నిఁకేల నావలనఁ దప్పా మాట సైరింపవా
ఔరా యో కానము నీమనంబు; దయ మీఱం బల్కనింతైన; నీ
ప్రాయం బేటికిఁ నిన్నుఁ బాసిన దృణప్రాయంబయో "కొక్కురో
* వావిలి లోఁద్రోయఁ గ్రోఁతివలెనే యుండెన్.
క. ఓవిద్వన్మణి నను సు
గ్రీవునియన్నకును జే రెఱింగింపుము రూ
పేవిత మనియెడు మధ్యము, వావిలిలోఁ... 121
* పాగా గొంతుకడ శిరముపైనిం గలదే.
క. బాగుగఁ దంబుఱ మీటుచు
రాగంబుల వినికిసేయు రమణికిఁ దలఁపన్
ధాగరిధగారి ధగరిగ, పాగా... 122
* కంబాలకుఁ జనులు గిరులకైవడి వెలసెన్.
క. శంబరవిరోధిమాయయొ
యంబుజసంభవునిసృష్టో యౌవనగతి దే
హంబునకు మించుచును జో, కం... 123
* భంగి నీళ్లను ద్రాగినఁ బ్రజ్ఞచెడదు
గీ. భంగినీళ్లను ద్రాగినఁ బ్రజ్ఞచెడక
పోవ దెటువంటి వారికి భూమిలోన
లలన యేమందుఁ జిత్ర మాకలశమునికి, భంగి... 124

* చండాళులఁ జేరు తమ్మి సరి యనఁ దగునే.
క. అండజగామిని శ్రీముఖ
మండలమునకు ద్విజరాజు మాద్రియొకా య
ట్లుండఁగఁ దద్వైరము గొని, చండాళులఁ... 125
* పోఁగులు చెవులకడ లేక భుజమున వెలసెన్.
క. పోఁగులు కావలె నంచని
యేగతిఁ దండ్రికడఁ జెప్ప నీయమి విప్ర
త్యాగతి బాఁపనపిల్లకుఁ, బోఁగులు... 126
* తరుణి నీకంట సుందరదాసుగుంట.
గీ. పుష్పిణివి నీవు కావేరి ముట్టరాదు
ఇందునవె తానమును జేయ నింపుగాదు
నాఁడె బహుయత్నమునఁ ద్రవ్వినాఁడుగాదె, తరుణి... 127
* పల్లములో రాతు రాతుపైఁ బల్లంబున్.
క. పెల్లుగ మీటిరి యశ్వా
ల్గొల్లున రాతులును వానిలో నొకటి వడిం
ద్రుళ్లఁగఁ బడె నా యగడితఁ, బల్లములో... 128
* కాశీతల మొక్క గ్రుక్కగాఁ గొనె లోనన్.
క. వేసవిదినముల నెండలు
గాసిన గాశియును జెంది కావడిలోనన్
మోసినజలం బమృతఘుటి, కాశీతల... 129
* మూరు జగడాన నారదమౌని బలిసె.
గీ. దైత్యనాశకు జగడాన దప్పి యణఁగె

శూలిపోరునఁ గొంచెము క్షుధ యణంగఁ
గదనమున వారికిని మిన్న గాన నాకు, మారుజగడాన... 130

* కుంపటిలో నక్క కుక్కకూనల నీనెన్.

క. తెంపరి యగు శుని కూనల
దింపఁగ గండు విడఁ జూలు దేఱిన ములుగన్
సొంపుగన దివ్వె నిడఁ బటిఁ, గుంపటిలో... 131

* చేఁపచన్నులలోఁ బాలు చెంబెఁ డుండె.

గీ. కోరియుండిన యావును గొల్ల నాల్గు
పళ్ల పాలని చెప్పిన బ్రమసియుండి
పచ్చికయు మేసి తవుడును బాగుగఁ దినఁ, జేఁప... 132

* కమలాననచంటిమీఁదఁ గాఁకర మొలచెన్.

క. రమణుం డూరికిఁ బోయెద
రమణీ యనఁ జనుల సరము రాచినతోడన్
భ్రమఁ జెందె ననఁగఁ బులకలు, కమలాననచంటిమీఁదఁ...

* ఖానుఁడు వేంచేసి రాఁగఁ గంటివె చెలియా

క. ఆసాఁడు యవనకన్యక
మానము చేకొన్న వాఁడు మాన్యుఁడు త్రిజగ
త్ప్రాణుఁడు ధీరుఁడు నిర్జిత, ఖానుఁడు... 134

* మణి కరఁగును గానచంద్రమసులను దక్కన్.

క. మణి కరఁగు గీతిచే విధు
ఘృణిచే లోకమున రసికుఁ డింతిచను మొనల్
పుణుకుటయె చాలుఁ జొక్కి ర,మణి... 135

* కంబలి తిని పెరుఁగునట్టి కాఁపుం గంటిన్.

క. సంబళమును గొనఁగా గ్రా
మంబున కంపితివి యందు మణియములే వి
త్తం బొసఁగలేమి నాఁకటి, కంబలి... 136

* బోటికి నెందైన వస్త్రముంతురె చెలియా.

క. పూఁటకుఁ బూఁటకు మేటౌ
బోటికి మేలైనవస్త్ర మొసఁగఁగవచ్చున్
హాటకమయ మగు నచ్చోం,బోటికి... 137

* ఉత్తరమున సూర్యబింబ ముదయం బయ్యెన్.

క మత్తాళిచికుర నాథుని
కత్తఱిఁ దములంపుమడుపు లందిచ్చుచు నా
చిత్తేశుఁ డనెడుపలుకున, కుత్తరమున ... 138

* ఈఁగయుఁ బులి సమముగానె యేర్పడియుండెన్.

క. ఈగుంటకడను నీళ్లను
ద్రాగుటకు న్రాఁగఁ బొంచి దారంబిడి వే
వేగఁ దుపాకిని నెత్తఁగ, నీఁగయుఁ... 139

* రతిపతి మన్మథుఁడు గాఁడు బ్రహ్మయె తలఁపన్.

క. సతతము వీణావాదన
చతురతఁ దన రత్నసభను జలరూపం బౌ
వితమునను జేయు నాథా, రతిపతి... 140

* రతనమునకు గుఱుతు దంతిరథఘోటకముల్.

క. సతతము సరసామాత్యుల

మతివిభవము గూడ రాష్ట్రవర్ధన మెప్పుడుం
గుతుకమ్మునఁ జేయు నలదో,రతనమునకు... 141

* బోడికిఁ గొప్పుంచ మిగుల ముద్దులు గులికెన్.

క. ఏడను వినికియుఁ గలదే
బోడికిఁ గొప్పుంచు పలుకు భువనస్థలిలోఁ
గోడెమిటారికి నాపూఁ, బోఁడికిఁ... 142

* పలుకులనే చెప్పుకతనఁ బలుకులె యయ్యెన్.

క. పులకండము లంచని తే
నెలటం చని పలుకుచుంద్రు నేరనివారల్
కలికికిఁ బలుకులు కపురపుఁ, బలుకులనే... 143

* గ్రామమ్మున కొసఁగె శివుఁడు కంజాతునకున్.

క. తామరలు వేయి పూజకు
నేమంబున నొకటి దఱుగ నేత్రం బిడినం
బ్రేమం జక్రమ్మును సం, గ్రామమ్మున... 144

* రంగపతే తురక గాక రంగప తౌనా.

క. అంగనఁ గొనె వానింటను
బొంగలి నదివెట్టఁ దినియెఁ బో యది యొగ్గా
గంగాధర యేమందుఁ దు, రంగపతే... 145

* హారంబులు లేక యమరు లౌ టరుదే కా.

క. ధీరతను దెంపుచేసుక
ఘోరాహవభూమిలోనఁ గూలిన మేలౌ
శూరగణ మప్పు డమృతా, హారంబులు... 146

* గాలికి సదృశములు యువతికఠినకుచంబుల్

క. నాలుఁగసమములు కన్నులు
కాలాహికి సాటి వేణి కాముని విల్లౌ
భ్రూలత లన్నట్లగును న, గాలికి... 147

*ధీరుఁడు రణ మన్న వెఱచుఁ దెంపరిగామిన్.

క. సూరునిఁ గన్న దివాంధము
బైరినిఁ గనుఁగొన్న కొంగ పంచాననముం
జేరినమృగ మన్నట్ల య,ధీరుఁడు... 148

* మీసానకుఁ గాళ్లు మూఁడు మేదినిఁ గల్గెన్.

క. మీసానకుఁ గాళ్లెక్కడ
వాసిగ విన్నదియు లేదు వసుధాస్థలిలో
వాసనగందము రాచెడు, మీసానకుఁ... 149

* పులి దాసరులకును బెట్టెఁ బొట్టలు నిండన్.

క. పులి యెదురఁ బడినచోఁ దిరు
మలరాయని వేఁడుకొనఁగ మనసున నొకఁడా
వలఁ దొలఁగిపోయె శాంతతఁ, బులి... 150

* పగటఁ జంద్రిక గనుపించెఁ బద్మనయన.

గీ. భాగములు సేయుచును వేడ్కఁ బలుకులాడఁ
దమ్మ రసమింతకొకపైఁ దగిలియుండ
నేమి యనఁ గొంకి తెలుసుక యింతినవ్వి, పగటఁ... 151

* కుందేటికిఁ గొమ్ములాఱు కుక్కకువలెనే.

క. మందకడఁ దఱిమి పట్టిన

నందుల మూఁడు పసరమ్ము లదరి పొడిచినన్
ముందుబడి వెనుక దూసెను, గుండేటికిఁ... 152

* చేఁప కొంగను మ్రింగెను జెట్టుపైని.

గీ. బలునిడివి యైన దాసరిపా మొకండు
చెట్టుమీఁదను గొమ్మను జుట్టుకుండి
దెలియకను గూఁటిపిల్లలఁ గలయ ముక్కు, చేఁప... 153

* దీపముశిఖమీఁద నీఁగ స్థిరముగ నిలిచెన్.

క. శ్రీపతికి భక్తి ధూపము
దీపము లిచ్చెడువితాన ధీరుఁడు వ్రాసెన్
గోపురముమీఁద వెనుకన్, దీపము... 154

* కడుపునఁ బెట్టుకొని ప్రోచెఁ గమలోద్భవుఁడున్.

క. ముడుపుల్లమీఁదను నాసలు
విడఁబడ వెవ్వారకైన విశ్రుతమౌ బు
త్తడికొంచెము వడి దొరకినఁ, గడుపునఁ... 155

* కొల్లడమున నొక్క చేఁప కొంగను మ్రింగెన్.

క. అల్లుని హాస్యము సేయఁగ
బెల్లమునం జేసి పక్షివితతిని గొని రాఁ
ద్రుళ్లిపడె నల్లగంపయుఁ, గొల్లడమున... 156

* పాలు త్రావకయుండియు బలిమికలిగె.

గీ ధరణినెల్లెడ బిడ్డలు తల్లిచనుల
పాలు త్రావకయుండిన బ్రదుకు టరుదు
వింతయిది యౌనొ కాదొ తాఁబేటిపిల్ల, పాలు... 157

* చుఱుకుగదా పంద రణము చూచినవేళన్.

క. కఱుకఱితోడను యుద్ధం
బిరువాగున నడచుచుండ నేర్పడ మఱియం
దిరవౌ దిగులునఁ బదయం, చుఱుకుఁ... 158

* కందులకును నెఱ్ఱమట్టి కావలయునె కా.

క. ముందుగ మాటలబిగువులు
నెందుకురా యాఁడె దీవు నేర్పడి నాతో
నందఱుఁ బొర్లరె మట్టిని, గందులకును... 159

* రామునికోపము వసిష్ఠుల నొప్పించెన్.

క. సేమముగ విందు పెట్టిన
నామౌనివరేణ్యుగోవు నడిగిన నీమిన్
ఏమఱక యుద్ధభూమిని, రామునికోపము... 160

* పులినిఁ బడె గుండు పందియు నెలుఁగు నీల్గె.

క. పులికిఁ జూఱుకంటఁ జెంతల మెలఁగువాని
పైఁబడక మూన దిది వినఁబడిన మాటె
మాటుమఱుఁగునఁ బొలకువ మీటమీటఁ, బులినిఁ... 161

* వీఁపునఁ జను లుండె గొల్ల వెండ్రుక లుండెన్.

క. ఆపురుషుం డాపడఁతిని
వైపున సిగ వేయు మనుచు వచియించెను దా
రాపద్మాక్షికిఁ జందురు, వీఁపునఁ... 162

* అశ్వినికి వెన్కలో నుండునది యొసంగె.

గీ. ఎచటనే యుండివచ్చె నీయెమ్మెకాఁడు?
పుబ్బ కావలిదిక్కుకుఁ బోయివచ్చె
నేమి కానుక యొసఁగెనే యింతి నీకు, నశ్వినికి... 163

* అన్నను సవతి యని పోరునట్లే యయ్యెన్.

క. వెన్నుఁడు మోహినిగా నౌ
చున్నయెడన్ శివుఁడు చూచి సొక్కుచుఁ దాఁబై
కొన్నఁ గని డెంద మోర్వక, యన్నను... 164

తెలుఁగుసమస్యలు సంపూర్ణము.

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1939.

		ప్రతి 1-కి రూ.	అ.
	...	2	0
ఆరణ్యపర్వము ,,	...	2	0
భీష్మద్రోణపర్వములు ,,	...	2	0
కర్ణశల్యసౌప్తిక స్త్రీపర్వములు,,	...	2	0
శాంతిపర్వము ,,	...	2	0
అనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములుగల సంపుటము	...	2	0
ఆదిపంచకము, ఒకటేసంపుటము	...	5	8
యుద్ధపంచకము, స్త్రీపర్వము గల సంపుటము	...	3	12
శాంతిసప్తకము	...	3	12
ఆదిపర్వముమాత్రము, పెద్దచ్చు, చిన్నసైజు	...	1	0
ఆనందరంగరాట్ఛందము, కాలికోబైండు	...	1	8
ఆంధ్రభాషాభూషణము, విపులమైన పీఠికతో	...	0	4
ఆంధ్రభాషార్ణవము	...	0	12
డిటో కాలికోబైండు	...	1	2
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు— టీకానుక్రమణికాసహితము	...	0	12
డిటో కాలికోబైండు	...	1	0
ఆంధ్రనామసంగ్రహము, మూలము	...	0	2
డిటో టీకానుక్రమణికాసహితము	...	0	6
ఆంధ్రదశరూపకము, మల్లాది సూర్యనారాయణశాస్త్రి	...	0	8
ఆంధ్రచంద్రాలోకము, సటీక	...	0	8
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము, గిల్టుబైండు		2	0
ఉత్తరహరివంశము, నాచన సోమనాథకృతము	...	1	6
కవిసంశయవిచ్ఛేదము, అడిదము సూరకవివిరచితము	...	0	6
కర్ణరసాయనము (మాంధాతృచరిత్ర)	...	1	
డిటో మేలుప్రతి, కాలికోబైండు	...		

	ప్రతి 1-కి	రూ. అ.
కవిరాజమనోరంజనము (పురూరవచరిత్ర), కనుపర్తి అబ్బయామాత్య ప్రణీతము ...	1	4
కళాపూర్ణోదయము, దళసరి కాగితములు ...	2	4
డిటో ఆర్టు పేపరు (అత్యుత్తమప్రతి) ...	4	0
కాశీఖండము, చక్కనికూర్పు ...	1	8
డిటో కాలికో బైండు ...	1	12
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతములోనిది) ...	0	4
డిటో గట్టుప్రభువిరచితము ...	0	6
కృష్ణరాయవిజయము, కుమార ధూర్జటికృతము ...	0	8
గజేంద్రమోక్షము, (భాగవతములోనిది) సటీక ...	0	6
డిటో కాలికో బైండు ...	0	8
గయోపాఖ్యానము, రామనామాత్య ప్రణీతము ...	0	8
గోపీనాథరామాయణము, 2 సంపుటములు, శ్రీమద్రామాయణమునకు సరియైనతర్జుమా, కవనము మిక్కిలిసొంపు, పీఠిక అతివిపులము	7	8
చాటుపద్యమణిమంజరి, క్రొత్తకూర్పు, ప్రథమభాగము ...	1	4
చిత్రభారతము, చరిగొండ ధర్మనకృతము, కాలికో బైండు ...	1	4
చెన్నబసవపురాణము, పావకవికృతము ...	1	2
ఛందోదర్పణము, (అనంతునిఛందము) ...	0	14
జైమినిభారతము, అశ్వమేధపర్వము ...	1	0
డిటో కాలికో బైండు ...	1	6
దశకుమారచరిత్రము, కేతనకవికృతము ...	1	8
డిటో కాలికో బైండు ...	1	12
దశావతారచరిత్ర, చక్కనికూర్పు ...	2	0
[illegible]లాపద్యములు ...	0	1

———

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, మదరాసు.

END OF
TITLE